


శనివారం ఉష్ణోగ్రతలు

గరిష్ఠం :	37.0°C
కనిష్ఠం :	23.0°C



హనుమకొండలోని అంబేద్కర్ నగర్‌లో ఇంకా పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

ఈసారైనా.. 'గూడు' కుదిరేనా?



పదేళ్లుగా పేదోడికి సాకారం కాని సొంతింటి కల

- గత ప్రభుత్వంలో అందని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు
- ఇందిరమ్మ ఇళ్ల పథకంతో కాంగ్రెస్ సర్కారు చేయూత
- సొంత స్థలముంటే ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయం
- విడతలవారీగా లబ్ధిదారుల ఖాతాలో జమచేయనున్న ప్రభుత్వం
- రేపు పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- తొలివిడతలో ఉమ్మడి జిల్లాకు రానున్న 50వేలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు

వరంగల్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పేదోడి సొంతింటి కల కలగానే మిగిలింది. ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటిని నిర్మించి ఇస్తామని చెప్పిన పాలకుల మాటలు నీటి మూటలే అయ్యాయి. గత ప్రభుత్వం అర్హులందరికీ విడతల వారిగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో అమలు నోచుకోలేదు. గత ఏడాది గృహలక్ష్మి పేరుతో దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఎన్నికల కోడ్‌తో ఆ పథకం ముందుకు సాగలేదు. దీంతో పదేళ్లుగా సొంత ఇళ్లు కలగా మారింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం జాగా ఉంటే రూ.5లక్షల సాయంతో సొంతింటి నిర్మించి ఇచ్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనుంది. దీంతో పేదోడికి సొంతింటిపై మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి.

డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు

2014లో బీఆర్ఎస్ పార్టీ సింగల్ బెడ్‌రూమ్‌తో పేదలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎన్నికలకు ముందు ప్రకటించింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది ప్రతీ నియోజకవర్గానికి 500 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించింది. 2016-19 వరకు మూడేళ్లలో మొత్తం ఉమ్మడి వరంగల్ జిల్లాకు 32వేల డబుల్ ఇళ్లు మంజూరయ్యాయి. అప్పటి మంత్రి చందులాల్, స్పీకర్ మధుసూదనాచారితో పాటు కొంత మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు అదనంగా డబుల్ ఇళ్లను మంజూరు చేయించుకున్నారు. అయితే డబుల్ ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగాయి. వరంగల్ అర్బన్ జిల్లాలో చేపట్టిన 4,784 ఇళ్లలో సగం కూడా పూర్తి కాలేదు. కొన్నిచోట్ల డబుల్ ఇళ్లు నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా తాత్సారం చేశారు. భూపాలపల్లి జిల్లాలో 3,882 ఇళ్లు మంజూరు అయితే 1,500 నిర్మాణాలు పూర్తి అయ్యాయి. భాస్కర్‌గడ్డలో ఉన్న 9,940 ఇళ్లు పంపిణీ చేసినప్పటికీ ఆ ఇళ్లలో కనీస వసతులు లేక నిరుపయోగంగా మారుతున్నా యి. మహబూబాబాద్ జిల్లాలో 5,571 ఇళ్లు మంజూరి కాగా, 1,733 ఇళ్లు మాత్రమే పూర్తి అయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డబుల్ ఇళ్లు ట్రబుల్‌గా మారటంతో సొంతింటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో గత ప్రభుత్వం 2020-21లో సొంత జాగా ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తా మని ప్రకటించింది. అయితే ఆ పథకం అమలుకు నోచుకోలేదు. 2023-24లో గృహలక్ష్మి పేరుతో సొంత జాగాలో ఇళ్లు నిర్మించుకుంటే రూ.3లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు దరఖాస్తులు కూడా స్వీకరించింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 2,58,090 మంది దరఖాస్తులు రాగా, అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిన చేసింది. ఇందులో 1,91,240 మంది అర్హులుగా గుర్తించింది. అయితే తొలి విడతలో నియోజకవర్గానికి 3వేల ఇళ్లే ప్రభుత్వం కేటా యించింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 30వేల గృహలక్ష్మి ఇళ్లు మంజూరయ్యాయి. ములుగు, హనుమ కొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాలో కొన్నిచోట్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు కూడా అందించారు. అయితే ఎన్నికల కోడ్ రావటంతో గృహలక్ష్మికి బ్రేక్ పడింది. అటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందక, ఇటు గృహలక్ష్మి పథకం ద్వారా సొం తింటి కల ఆవిరి కావటంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదేళ్లలో 5వేల మందికి కూడా పూర్తిస్థాయిలో సొంత ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చేయూతనివ్వలేదనే విమర్శలు ఉన్నాయి. పదేళ్లగా సొంతింటి కోసం ఎదురుచూపులే మిగిలాయి తప్ప.. కల సాకారం కాలేదని లబ్ధిదారులు వాపోతున్నారు.

వైఎస్ హయాంలో..

సొంతిల్లు పేదోళ్ల కల. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో సొంతింటిని నిర్మించుకోవాలని ఎంతోమంది పేదలు ఎదురుచూస్తున్నారు. 2014కు ముందు కాం గ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపె ట్టింది. చాలా గ్రామాల్లో ఇందిరమ్మ కాలనీలను ఏర్పా టు చేసి, సొంతింటిని నిర్మించి ఇచ్చింది. జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.1లక్ష నుంచి రూ.1.50లక్షల వరకు ఆయా సామజికవర్గాలను బట్టి ఆర్థికసాయం అందించింది.

ఇందిరమ్మ ఇళ్ల పథకంతో..

పదేళ్లగా సొంతింటి కోసం ఎదురుచూసిన అర్హులైన పేదలకు కొత్త ప్రభుత్వం గూడుపై గుడ్‌న్యూస్ చెప్పింది. తొలి దశలో సొంతంగా జాగా ఉంటే ఇంటిని నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం చేస్తా మని ప్రభుత్వం ప్రకటించింది. ఆ తరువాత సొం తంగా ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇందిరమ్మ కాలనీ లను ఏర్పాటు చేయనుంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలను ప్రకటించింది. అందులో ఇందిరమ్మ



మిగతా 7వ పేజీలో..

ఉమ్మడి జిల్లాకు 50వేలకు పైగా ఇళ్లు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో తొలి విడతలో 50వేలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు అందనున్నాయి. ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గానికి తొలివిడతలో 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లుగా ప్రకటించింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు 42వేల ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానున్నాయి. అలాగే భూపాలపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గంలోని సగానికి పైగా మండలాలు ఉన్నాయి. అలాగే ములుగు జిల్లాలో భద్రాచలం నియోజకవర్గంలోని రెండు మండలాలు, మహబూబాబాద్ జిల్లాలో ఇల్లందు నియోజకవర్గంలోని రెండు మండలాలు, హనుమకొండ జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని రెండు మండలాలు, హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక మండలం కలిసి ఉంది. ఈ మండలాల్లో కూడా సుమారు 8వేలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు రానున్నాయి. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక్కొక్క ఇంటికి రూ.5లక్షల చొప్పున మొత్తం 50వేల ఇందిరమ్మ ఇళ్లకు రూ.25వేల కోట్లు ఖర్చు చేయనున్నారు.



కల్యాణోత్సవంలో మంగళసూత్రాలను భక్తులకు చూపిస్తున్న వేదపండితులు

కల్యాణం.. కమనీయం..

- కన్నుల పండువగా వీరభద్రుడి కల్యాణం
- కురవి క్షేత్రానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ సుధీర్‌రాంనాథ్ దంపతులు
- కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రాంచంద్రు దంపతులు
- వీరభద్ర, శివనామస్మరణతో హోరెత్తిన కురవి

8



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బలరాంనాయక్

మహబూబాబాద్ , మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ మానుకోట ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన పోరిక బలరాంనాయక్ కుటుంబ సమేతంగా సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. తనకు కాంగ్రెస్ నుంచి మానుకోట ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా హుస్సేన్ నాయక్



మహబూబాబాద్ రూరల్, మార్చి 9 : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల తావుర్యా తండాకు చెందిన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జాటోతు హుస్సేన్ నాయక్ నియామకమయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ అడిషనల్ సెక్రటరీ ఆర్.జయ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మచ్చర్ల తావుర్యాతండాకు చెందిన జాటోతు హుస్సేన్‌నాయక్ బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి అరంగేట్రం చేశారు. 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో మానుకోట నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా, 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట పార్లమెంటరీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఇటీవల 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం మానుకోట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించారు.

హుస్సేన్‌నాయక్ ప్రొఫైల్ :

పేరు	:	జాటోతు హుస్సేన్‌నాయక్
పార్టీ	:	బీజేపీ
పదవి	:	జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు
పుట్టిన తేదీ	:	06-03-1982
స్వగ్రామం	:	గ్రామం, మచ్చెర్ల మం, గూడూరు. జిల్లా మహబూబాబాద్
తల్లిదండ్రులు	:	లచ్చ్యాగంపీ
భార్య	:	జమున
పిల్లలు	:	పునీత్, డార్విన్
విద్యార్హత	:	బీఏ (పొలిటికల్ సైన్స్)

రాజకీయ నేపథ్యం : 2018 నవంబరు బీజేపీలో చేరిక 2018 డిసెంబర్‌లో మానుకోట ఎమ్మెల్యేగా పోటీ 2019 ఏప్రిల్ మానుకోట ఎంపీగా పోటీ చేశారు. 2023 శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు.

కాంగ్రెస్‌లోకి నూకల నరేష్‌రెడ్డి?

- పార్టీ మారేందుకు రెండు గంటలు రహస్య మంతనాలు

మహబూబాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి తన ఫాలోవర్స్‌తో మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలోని మామిడి తోటలో రహస్య భేటీ కావడం జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతోంది. శనివారం ఉదయం సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో కాంగ్రెస్ పార్టీలో తనతో కలిసి వచ్చేందుకు సిద్ధంగా ఉన్న డోర్నకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో నూకల నరేష్‌రెడ్డి భవిష్యత్ కార్యచరణపై పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది. ఈ భేటీలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ముఖ్య అనుచరుడు, ప్రముఖ కాంట్రాక్టర్ కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్, కురవి బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డితో పాటు డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని రెండు మండలాల జడ్పీటీసీలు, ఒక సింగిల్ విండో చైర్మన్, ఓ మండల ఎంపీపీ భర్తతో పాటు మరికొందరు నాయకులు, కార్యకర్తలు నరేష్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమని స్పష్టం చేసినట్లు తెలిసింది.



అనుచరులతో భేటీ అయిన నూకల నరేష్‌రెడ్డి

నాలుగు దశాబ్దాలుగా.. వైరీవర్గంగా...

డోర్నకల్ నియోజకవర్గంలో దాదాపు నాలుగు దశాబ్దాలుగా మాజీ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్‌తో వైరీవర్గంగా కొనసాగుతూ.. వచ్చిన నూకల నరేష్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉంటూ రెడ్యానాయక్ తరుపున పనిచేశారు. స్వయాన వరంగల్ జిల్లా కాంగ్రెస్ మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డికి సమీప బంధువైన నూకల నరేష్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలప్పుడే కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం జరిగింది. కానీ, ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే పనిచేసిన నరేష్‌రెడ్డి డోర్నకల్‌లో ఓటమి తర్వాత నుంచే కాంగ్రెస్‌లో చేరేందుకు తన ఫాలోవర్స్‌తో పలుమార్లు చర్చలు జరిపినట్లు తెలిసింది. ఆ క్రమంలోనే ఇదే డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్‌తో మాట్లాడిన నూకల నరేష్‌రెడ్డి, ఆపై మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి తనయుడైన రఘురాంరెడ్డితో కలిసి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వద్ద కాంగ్రెస్‌లో చేరికపై తన మనసులోని మాటను వెల్లడించినట్లు తెలిసింది. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో చేరికకు మార్గం సుగమం చేసినట్లు తెలిసింది.

17న కాంగ్రెస్ కండువాలు కప్పనున్న సీఎం?

డోర్నకల్ నియోజకవర్గంలో కారు దిగి.. చేయి అందుకోనున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డితో సహా పలువురు ముఖ్యులు ఈ నెల 17న కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలిసింది. ఆ రోజు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరేందుకు అపాయింట్‌మెంట్ లభించినట్లు తెలుస్తోంది.

డోర్నకల్‌లో బీఆర్ఎస్‌కు షాక్

- హస్తం గూటికి మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్..?

డోర్నకల్, మార్చి 9 : రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో కోల్పోయాక క్యాడర్‌లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. తమను ఎవరు పట్టించుకోవడం లేదని కొట్టుమిట్టాడుతున్న ద్వితీయ శ్రేణి నేతలు తమ.. దారి తాము చూసుకునే పరిస్థితి ఏర్పడింది. అందులో భాగంగానే డోర్నకల్ మునిసిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగంతో పాటు ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ నెల 12న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ సమక్షంలో అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిసింది. దీంతో వీరిని వ్యతిరేకించే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం సాయంత్రం ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ను కలిసి అభ్యంతరాలను వ్యక్తం చేయగా మొదట్నుంచి పార్టీలో ఉన్న వారికే ప్రాధాన్యత ఉంటుందని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిసింది. పార్టీ పటిష్టత కోసం అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ వారికి సూచించారు.

దళిత కాలనీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

- ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్

కురవి, మార్చి 9 : దళిత కాలనీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. కురవి మండలం బలపాల దళిత కాలనీని శనివారం సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ మరమ్మతుకు నిధులు కేటాయిస్తానని, అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తానన్నారు. కాలనీలో సీసీ రోడ్లు వేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, గొల్లపల్లి రజినీకాంత్, అంబటి వెంకటనారాయణ, ప్రభాకర్‌రావు, బాలగాని శ్రీను, అవిరె మోహన్‌రావు, బిక్కునాయక్, ఎం.నాగేశ్వర్‌రావు, మాలోతు భూపాల్‌నాయక్, నారాయణ, మాలోతు లింగ్యానాయక్, రొయ్యల వీరభద్రం, ఎటుకూరి నాగేశ్వర్‌రావు, బత్తుల నాగన్న, నామ సీతయ్య పాల్గొన్నారు.



బలపాలలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్



ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఎన్‌హెచ్‌ఎం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి

నెహ్రూసెంటర్, మార్చి 9 : నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.రుక్నోద్దీన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రుక్నోద్దీన్ మాట్లాడుతూ... ఎన్‌హెచ్‌ఎం పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ అసిస్టెంట్, ఎంఎన్‌వో, వాచ్‌మెన్, స్వీపర్లకు జీవో నెంబర్ 51 ప్రకారం వేతనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, సోన, సౌశిల్య, కిశోర్, రాజ్‌కుమార్, నితిన్, పవన్, వి.రాజ్‌కుమార్, వినీత్, సాయి, వెన్నెల, మమత, రేవతి పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఈవో

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 9 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. మహబూబాబాద్ మండలం మాధవాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించి పాఠశాల నిర్వహణకు ఉపయోగిస్తున్న పలు రికార్డులు, విద్యార్థులకు నిర్వహించిన వివిధ పరీక్ష ఫలితాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. త్వరలో పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయని, పరీక్షకు హాజరయ్యే ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా సంసిద్ధులను చేయాలని సూచించారు.

ఎక్కువ మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించే విధంగా చూడాలని హెచ్‌ఎం సంకా బద్రినారాయణకు సూచించారు. అనంతరం మన ఊరు-మన బడి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, సౌభాగ్య, దుర్గయ్య, ప్రవీణ్, నాగరాణి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మహబూబాబాద్ రూరల్, మార్చి 9: రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామ శివారులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామ శివారు ముత్యాలమ్మ తండాకు చెందిన కేలోతు కిషన్ (38) నాటు కోళ్ల విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తాళ్లపూసపల్లి నుంచి మహబూబాబాద్‌కు సొంత పనినిమిత్తం తన ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో అయోధ్య గ్రామ శివారులో రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టాడు. ఈ ఘటనలో కిషన్ తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు.

అవకాశం కల్పించండి

హనుమకొండ చౌరస్తా, మార్చి 9: బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరిమల్లె సదానందం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ.. 22 ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా, ఉద్యమకారుడిగా సేవలు చేశానన్నారు.

ఉద్యమకారులకే బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఇవ్వాలి..

- అరూరి రమేశ్, కడియం కావ్యకు ఇవ్వొద్దు
- ఉద్యమకారుల డిమాండ్.. పసునూరి ఆధ్వర్యంలో రహస్య భేటీ


భేటీలో పసునూరితో ఉద్యమకారులు

వరంగల్ క్రైం, మార్చి 9: రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలైన అరూరి రమేశ్‌కు, పార్టీ ప్రాథమిక సభ్యత్వం కూడా లేని కడియం కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వొద్దని బీఆర్ఎస్ అధిష్ఠానాన్ని ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించి పార్టీ కోసం పనిచేస్తున్న తమలో ఒకరికి అవకాశం కల్పించాలని వారు స్పష్టం చేస్తున్నట్లు తెలిసింది. శనివారం రాత్రి హనుమకొండ హంటర్‌రోడ్డులోని ఒక కన్వెన్షన్‌లో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు జోరిక రమేశ్, వీరేందర్, బోడ డిన్నా, చింతల యాదగిరి, బండి రజనీకుమార్, ఎం.శ్రీనివాస్, సదానందం రహస్య భేటీ నిర్వహించారు.

వరంగల్ ఎంపీ టికెట్ ఇచ్చే విషయంలో పార్టీ అధిష్ఠానం ప్రస్తుతం ఎంపీగా కొనసాగుతున్న తనను పరిగణలోకి తీసుకోకపోవడంపట్ల పసునూరి దయాకర్ అసహనంతో ఉన్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఉద్యమకారులతో పసునూరి దయాకర్ భేటీ నిర్వహించినట్లు సమాచారం. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్‌లో ఉన్నవారిలో ఉద్యమ సమయం నుంచి కొనసాగిన ఏకైక వ్యక్తినని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. తనను పార్టీ ఏమాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. నిన్నమొన్న వచ్చిన వారికి పార్టీ పెద్దపీట వేస్తోందని పేర్కొనట్లు సమాచారం. భేటీ అయిన వారిలో ఎవరికి ఇచ్చినా తాను సహకరిస్తానని, వారి గెలుపునకు తనవంతు సహకారం అందిస్తానని పసునూరి తెలిపినట్లు తెలిసింది. ఒక వేళ తనకు అవకాశం వచ్చినట్లైతే ఉద్యమకారులకు పార్టీలో సముచిత స్థానం దక్కేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

రహస్య భేటీకి హాజరైన ఉద్యమకారులు తమలో ఎవరికి అవకాశం కల్పించినా ఐక్యంగా ఉండి గెలిపించుకుంటామని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. తమ నిర్ణయాన్ని పార్టీ పరిగణలోకి తీసుకోనట్లైతే ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుందామని, ఉద్యమకారులకు గౌరవం ఇచ్చే సంస్థలోకి వెళదామని పలువురు ఉద్యమకారులు వారి అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు తెలిపినట్లు సమాచారం. కాగా, ఒకరిద్దరు ఉద్యమకారులు మాట్లాడుతూ.. రెండుసార్లు ఎంపీగా చేసిన పసునూరి దయాకర్‌ను సైతం టికెట్ రేసు నుంచి తప్పుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈ భేటీ బీఆర్ఎస్‌లో ప్రకంపనలు సృష్టించే అవకాశం ఉంది.

నేడు ఉచిత శిక్షణకు ప్రవేశ పరీక్ష

వడ్డెపల్లి, మార్చి 9: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ద్వారా 5 నెలల పాటు వివిధ ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షలకు హనుమకొండ వడ్డెపల్లిలోని షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సంస్థ అధికారి బి.నిర్మల, స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ గౌరవ సంచాలకుడు డాక్టర్ కొంగర జగన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్‌పై ఫొటో సరిగా ముద్రితం కాకుంటే ఫొటో అతికించి గెజిటెడ్ అధికారితో సంతకం చేయించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయంలో బ్లాక్‌పెన్ మాత్రమే వాడాలని, పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ఆధార్‌కార్డు తీసుకొని గంట ముందుగానే హాజరు కావాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ : 95428 34507 లో సంప్రదించాలని కోరారు.

ఉచిత ఫిట్‌నెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 9: ఆర్మీ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సంబంధించిన ఉచిత ఫిట్‌నెస్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కేవీఆర్ ఫిట్‌నెస్ సెంటర్ ట్రైనర్ కీసరి రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 9133224565 ఫోన్ నెంబర్‌లో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. శిక్షణ తరగతులు ఈ నెల 13 నుంచి వరంగల్ ఓసిటీ గ్రౌండ్‌లో ప్రారంభం అవుతాయని తెలిపారు.

13న జాబ్ మేళా

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 9: ములుగురోడ్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 13న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.మల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా యాక్సిస్ బ్యాంకులో ఖాళీగా ఉన్న బిజినెస్ డెవలప్‌మెంట్ ఎక్జిక్యూటివ్స్‌గా ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 18 నుంచి 28 యేళ్ల వయస్సు కలిగి ఏదేని డిగ్రీ పూర్తి చేసిన యువతీ, యువకులు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉండి అర్హులైన వారు ఈ నెల 13న నిర్వహించే జాబ్ మేళాకు ఉదయం 11గంటలలోపు ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9848895937 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

17న జిల్లా స్థాయి చెస్ పోటీలు


వరంగల్ స్పోర్ట్స్, మార్చి 9: తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 17న హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-15 బాలబాలికల విభాగంలో వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 2009 జనవరి 1లోపు జన్మించిన వారు ఇందులో పాల్గొనవచ్చని కన్నా తెలిపారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9059522986లో సంప్రదించాలని తెలిపారు.

పేకాట కేంద్రంపై దాడి

వరంగల్ క్రైం, మార్చి 9: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కరీమాబాద్‌లో ఒకరి నివాసంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్, ఎస్ఐ శరత్ ఆధ్వర్యంలో దాడి చేశారు. శనివారం నిర్వహించిన దాడిలో రూ.24వేల నగదు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిపై కేసు నమోదు చేశారు.

కారు బేజారు

- రోజురోజుకూ బీఆర్ఎస్‌ను వీడుతున్న నాయకులు
- అడ్డుకట్ట వేయడంలో నాయకత్వం విఫలం



వరంగల్ క్రైం, మార్చి 9: బీఆర్ఎస్‌లో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. క్యాడర్ పార్టీనీ వీడుతున్నా అడ్డుకునే నాయకత్వం కరువైంది. బీఆర్ఎస్‌కు సంస్థాగతంగా నిర్మాణం లేకపోవడం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చవిచూశాక పార్టీ కేడర్ అధికార పార్టీ కాంగ్రెస్ వైపు వెళుతోంది. శాసనసభ ఎన్నికల అనంతరం ఒక్కొక్కరిగా పార్టీని వీడుతున్నారు. పదేళ్ల అధికారాన్ని అనుభవించిన పార్టీ నేతలు సైతం ఓటమిని తట్టుకోలేక పదవుల కోసం కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. బడానేతలు భవిష్యత్ కోసం బీఆర్ఎస్‌ను వీడుతుండగా, వారి వెంట కేడర్ అంతా వలస బాట పడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. పదేళ్ల అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నేతలు.. అధికారం లేకుండా ఉండలేకపోతున్నారు. అధికారం కోల్పోయిన నెలరోజుల్లోనే బీఆర్ఎస్‌ను వీడుతున్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా 12 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు ఎంపీ నియోజకవర్గాలున్నాయి. 2018లో జరిగిన ఎన్నికల్లో 12 అసెంబ్లీ స్థానాల్లో ములుగులో కాంగ్రెస్ విజయం సాధించగా, మిగతా 11 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. ఆరు జిల్లాల జడ్పీలు, మండల పరిషత్‌లు సైతం బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. రెండు ఎంపీ స్థానాలు సైతం బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారు. కాగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 12లో కేవలం రెండు (స్టేషన్ ఘనపూర్, జనగామ) మినహా 10 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలో లేని బీఆర్ఎస్‌లో ఆపార్టీ క్యాడర్ ఉండలేకపోతున్నారు. పదవులు పదిలం చేసుకునేందుకు, భవిష్యత్‌లో పదవులు పొందేందుకు కాంగ్రెస్ బాటపడుతున్నారు. మూడు మాసాల్లోనే నర్సంపేట, పరకాల, వర్ధన్నపేట మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లాయి. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌తో పాటు వరంగల్ తూర్పులోని 15మంది కార్పొరేటర్లు, పశ్చిమ నియోజకవర్గం నుంచి ఆరుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎన్నికలకు ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ పార్టీని వీడారు.

తాజాగా శనివారం డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతి, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు ఐనవోలు, వర్ధన్నపేట మండలాల నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రేపో మాపో వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని 10మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. వీరు స్థానిక ఎమ్మెల్యే నాగరాజుతో మాటాముచ్చట మాట్లాడుకున్నారు. శాసనసభ ఎన్నికల ముందే భూపాలపల్లి మున్సిపాలిటీకి చెందిన పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. మొత్తంగా బీఆర్ఎస్ క్యాడర్ అంతా కాంగ్రెస్ బాటపడుతుండటం విశేషం.

అడ్డుకునే నాయత్వం లేదు

కేడర్ ఖాళీ అవుతున్నా పట్టించుకునే నాయకత్వం కరువైంది. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు సంస్థాగతంగా పటిష్టమైన నిర్మాణం లేకపోవడం పార్టీకి నష్టం చేకూర్చుతోంది. జిల్లా పార్టీ అధ్యక్ష పదవులు ఎమ్మెల్యేలకు కట్టబెడుతూ నిర్ణయం తీసుకున్న అధిష్ఠానం కిందిస్థాయిలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేయలేదు. ఉద్యమ సమయంలో నియమించబడిన కమిటీలే ప్రస్తుతం చెలామణి అవుతున్నాయి. వీరికి సరైన గుర్తింపు లేకపోవడంతో కేడర్‌ను పట్టించుకున్న పాపానపోవడం లేదు. మూడు మాసాలుగా పెద్దఎత్తున బీఆర్ఎస్ కేడర్ కాంగ్రెస్‌లోకి జంప్ చేస్తుంటే కనీసం వద్దు అనే నేత కరువయ్యాడు. జిల్లా పార్టీ అధ్యక్షులు సైతం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పార్టీ మారే వారితో చర్చించి బరోసా ఇచ్చే ప్రయత్నం చేసిన దాఖలాలు లేవు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఎమ్మెల్యేలుగా ఓటమి చెందిన అధ్యక్షులు పక్క చూపులు చూసే పరిస్థితి బీఆర్ఎస్‌లో నెలకొంది. వీరు కేడర్‌ను పట్టించుకునే స్థితి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నట్లు కనిపిస్తోంది. మొత్తంగా బీఆర్ఎస్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది.

ఈ సారైనా 'గూడు' కుదిరేనా?

(5వ పేజీ తరువాయి)

ఇళ్లు కూడా ఒకటి. ఈ నెల 11వ తేదిన సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. సొం త స్థలంలో కనీసం 400 చదరపు అడుగుల్లో ఇళ్లు నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ ఇంటికి ప్రభుత్వం రూ.5లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్లు ప్రకటిం చింది. నాలుగు విడతల్లో ఈ ఆర్థిక సాయం లబ్ధిదా రులకు అందనుంది. మొదటి బేస్‌మెంట్ స్థాయిలో రూ.1లక్ష ఆర్థిక సాయం ప్రభుత్వం నుంచి రానుంది. అలాగే పైకప్పుకు మరో లక్ష రుపాయలు, ఆ తరువాత గోడల నిర్మాణం పూర్తి అయినా తరువాత మరో రూ.2లక్షలు సాయం అందించనున్నారు. ఇంటి నిర్మాణం మొత్తం పూర్తి అయినా తరువాత మిగతా రూ.1లక్ష కూడా లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు. ఎలాంటి ఇల్లు లేని, తెల్లరేషన్‌కార్డు ఉన్న నిరుపేదలే ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. గుడిసెలు, మట్టి గోడల ఇల్లున్న వారు కూడా ఇందిరమ్మ పథకానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకున్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అయితే సొంత జాగా లేని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకంలో భాగంగా జాగతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయం చేస్తామని ప్రకటించింది. సోమవారం ప్రారంభమయ్యే ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తమ సొంతింటి కల సాకారమవుతుందనే ఆశతో అర్హులైన పేదలు ఉన్నారు.

సీపీఐలోకి వేల్పుల సారంగపాణి



సీపీఐలో చేరినవారితో సాంబశివరావు

హనుమకొండ కలెక్టరేట్, మార్చి9: హనుమకొండకు చెందిన కార్మిక సంఘం నాయకుడు వేల్పుల సారంగపాణితోపాటు పలువురు నాయకులు శనివారం హైదరాబాద్‌లోని ముగ్దుం భవన్‌లో సీపీఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హనుమకొండలో కార్మిక సంఘం నాయకుడిగా పనిచేస్తున్న సారంగపాణి పార్టీలో చేరడం హర్షనీయమన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఆధ్వర్యంలో సారంగపాణితో పాటు కోమటి రమేష్, గండు సత్యంలు సీపీఐలో చేరారు.

సీపీఎం నుంచి సారంగపాణి బహిష్కరణ

వరంగల్ కార్పొరేషన్: సీపీఎం పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న సీపీఎం జిల్లా నాయకుడు వేల్పుల సారంగపాణిని పార్టీ నుంచి బహిష్కరిస్తూ సీపీఎం జిల్లా అధ్యక్షుడు బొట్ల చక్రపాణి శనివారం ఆదేశాలు జారీ చేశారు. హనుమకొండ రాంనగర్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.. పార్టీ నిర్మాణ పనులకు వ్యతిరేకంగా పని చేసిన వేల్పుల సారంగపాణిని బహిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఇక నుంచి సీపీఎం పార్టీకి సారంగపాణికి ఎటువంటి సంబంధం లేదని పార్టీ సభ్యులు, నాయకులు గమనించాలని చక్రపాణి సూచించారు.

యువతి ఆత్మహత్య



కాజీపేట, ఫిబ్రవరి 9: పీహెచ్‌డీ ఎక్కడ చేయాలో తేల్చుకోక , తీవ్ర మనస్థాపానికి గురై ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. కాజీపేట ఇన్‌స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట సిద్ధార్థనగర్‌కు చెందిన బల్గూరి వేణుగోపాల్ - వకుల దంపతులకు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. కూతురు బల్గూరి బ్రిందా (28)కు ఇండియాలో , అమెరికాలో పీహెచ్‌డీ సీటు వచ్చింది. పీహెచ్‌డీ ఎక్కడ చేయాలో తేల్చుకోక తీవ్ర మనస్థాపానికి గురై గదిలోకి వెళ్లి శుక్రవారం రాత్రి ఫ్యానుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఘటనా స్థలికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించామన్నారు. తండ్రి వేణుగోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్ రెడ్డి తెలిపారు.

ఉద్యోగులపై హరీష్‌రావు వ్యాఖ్యలు సరికావు

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 9: ఉద్యోగులపై మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు సరికావని జీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపెల్లి ప్రకాశ్ శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమ్మె ఉద్యోగుల కారణంగానే విజయవంతమైన సంగతి గుర్తు చేశారు. అలాంటి విషయాలను మరిచి మాజీ మంత్రి హరీష్‌రావు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రైతులను గౌరవించాల్సిందే కానీ.. ప్రభుత్వంలో ఉద్యోగుల పాత్రను మరవద్దని హితవు పలికారు. వేతన బిల్లులు, పీఆర్సీ బకాయిలు, మెడికల్ బిల్లులు, జీపీఏ రుణాలు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంచిన వారి ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు అప్పటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చూసి సహకరించిన సంగతిని గుర్తు చేశారు. హరీష్‌రావు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

బంగారం ఎరచూపి డబ్బులతో ఉడాయింపు

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన ● పోలీసులను ఆశ్రయించిన బాధితులు

బయ్యారం, మార్చి 9 : తాను ఆదాయపు పన్ను కార్యాలయంలో పనిచేస్తానని, తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానని చెప్పి ఓ వ్యక్తి పలువురిని మోసం చేసి డబ్బులతో ఉడాయించాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం చోక్లాతండాలో ఆలస్యంగా వెలుగుచూసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. చోక్లాతండాకు చెందిన సాయి అనే వ్యక్తి కొంత కాలంగా ఇతర ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నాడు. సుమారు ఏడాది కిందట చోక్లాతండాకు వచ్చిన సాయి.. క్రమేపీ సమీప బంధువులు, సుపరిచితులను మచ్చిక చేసుకుంటూ వారికి దగ్గరయ్యే ప్రయత్నం చేశాడు.

ఈ క్రమంలోనే తాను ఆదాయపు పన్ను కార్యాలయంలో పనిచేస్తానని.. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటూ నమ్మబలుకుతూ పలువురి దగ్గర నుంచి అందినకాడికి దండుకున్నాడు. కొందరు అప్పులు చేసి డబ్బులు ముట్టజెప్పగా.. మరికొందరు ఆశకొద్ది పాత బంగారం తాకట్టు పెట్టి డబ్బులు ఇచ్చినట్లు తెలిసింది. చోక్లాతండాతో పాటు సమీప గ్రామాలతో కలుపుకొని దాదాపు 10మంది వ్యక్తుల నుంచి సుమారు రూ.40 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. రెండు నెలలుగా చోక్లాతండాకు సాయి రాకపోవటం, ఎక్కడ ఉన్నాడనే సమాచారం కూడా స్పష్టంగా తెలియకపోవటంతో అనుమానం వచ్చిన బాధితులు.. శనివారం స్థానిక పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ విషయమై బయ్యారం ఎస్సై ఉపేందర్‌ను వివరణ కోరగా.. సాయి అనే వ్యక్తి తమను మోసం చేసి డబ్బులతో ఉడాయించినట్లు పలువురు బాధితులు పేర్కొన్నారన్నారు. దీనిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని త్వరలోనే అన్ని విషయాలు వెల్లడిస్తామన్నారు.



WANTED
★ Wanted Female Front Office Coordinater Receptionist with Computer knowledge minimum experience of 1 year. GNM (or) B.Sc. Nursing Female Staff Nurse required. Cell : 9305444555, 9381619355
AJW-159790

WANTED
★ మార్కెటింగ్ మేనేజర్స్ Male/Female కావలెను. Salary : 30,000/- Quali : 10th to Degree, Interview : 10-03-2024 on Sunday at 10 am to 2 pm, Old Warangal All Mandals. Cont : 8712205139
AJW-177980

కావలెను
★ HNK Nit దగ్గర ఉన్న విక్టోరియా బార్ & రెస్టారెంట్‌లో పని చేయడానికి వెయిటర్స్, క్లీనర్స్ కావలెను. సెల్ : 9703267680
AJW-159758

WANTED
★ 24 సం॥రాల విద్యా చరిత్ర గల భారతీయ ప్లేస్కూల్ నర్సరీ - 2 వరకే, ఇందిరమ్మ విగ్రహం జంక్షన్, అడ్మిషన్లు ప్రారంభమైనవి. విభిన్న విశిష్టలతో ఫలమైన పునాది లక్ష్యం. సంప్ర॥ 8801066232
AJW-5839

WANTED
★ హనుమకొండ చౌరస్తా లోని జీవన్‌లాల్ మెడికల్ స్టోర్స్‌లో పనిచేయుటకు సేల్స్ మెన్ / హెల్పర్స్ కావలెను. 24-30 వయసుకలవారు సంప్రదించండి సెల్ : 8008682125
AJW-16920

కావలెను
★ A to Z బజార్ నందు సెక్యూరిటీగా పనిచేయుటకు అమ్మాయిలు, అబ్బాయిలు కావలెను. సంప్ర॥ A to Z Bazar, అదాలత్ సర్కిల్, HNK. Cell : 9059040017
AJW-14206

WANTED
★ అమృత వృద్ధ ఆశ్రమంలో పనిచేయుటకు మగ పనిమనిషి కావలెను. వసతి + జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9492821341
AJW-177983

WANTED
★ Wanted Female Tele Executives & Female Tele Admins for HDFC Bank. Salary 10K to 20K + Incentives. Cont : 9963490087
AJW-159717

WANTED
★ కిరాణా షాపులో అమ్మే ఐటమ్స్‌ను బైక్ ద్వారా డోర్‌టు డోర్ తిరిగి అమ్మే సేల్స్ పర్సన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + అలవెన్స్‌లు కలవు. సంప్ర॥ 9000352444
AJW-177984

SITUATION VACANT
★ Wanted Insurance Advisers. Salary Basic Conditions Apply 98480 73605
AJH-01604

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

LAND FOR SALE
★ 15వ డివిజన్, మొగిలిచెర్ల గ్రామ శివారులో 0.35 గుంటల భూమి అమ్మకమునకు కలదు. రోడ్డు సౌకర్యం కలదు. సంప్ర॥ 9618442828
AJW-14204

BUILDING FOR SALE
★ హన్మకొండ రాంనగర్‌లో 300 చ.గ.ల G+2 3ఫ్లోర్ గల కొత్త బిల్డింగ్ EACH FLOOR 2200Sft. తో అమ్మకానికి రెడీగా ఉంది. సం.ప్ర.॥ 9849385402
AJW-5842

LAND FOR SALE
★ మామునూర్‌లో కుడా లేఅవుట్ రెండు దిశల్లో చౌరస్తా నుండి మరియు క్యాతిఖాస్లే ఆశ్రమ పాఠశాల పక్కనుండి 800 మీటర్ల దూరంలో పెన్నిస్థిరా దాంబర్ రోడ్డు పై సైట్ ఫేసింగ్ 263, 228 అమ్మకానికై కలదు. సం.ప్ర॥ 9032111600
AJW-159756

అమ్మబడును / కొనబడును
★ మీరు ప్లాట్లు / అపార్ట్‌మెంట్లు / ఇండ్లు అమ్మాలనుకుంటున్నారా / ఎక్కడైనా కొనాలనుకుంటున్నారా ఈ నెంబర్‌కు సంప్రదించండి : రామారావు, 9866722861, వరంగల్.
AJW-177823

FLAT FOR SALE
★ రెవెన్యూ కాలనీ సుబేదారి రామాలయం దగ్గర ఫ్లాట్లు అమ్మకానికి కలవు ఇండిపెండెంట్ 3 BHK flats విస్తీర్ణం 2876 చ॥అ॥ 1 & 4 flats అమ్మబడును. 7793905045
AJM-10580

HOUSE FOR SALE
★ HOUSE FOR SALE : NARSAMPET Near by Angadi Road 300 Sq.Yards. West Face & North Face. Cont : 7097780786
AJW-5836

PLOT FOR SALE
★ మడికొండలో కుడా లేఅవుట్ 333 చ॥గ॥ల (40x75) గల ప్లాటు అమ్మబడును, నార్త్ ఫేస్, 50 ఫీట్ల రోడ్డు, Hyd. హైవేకు కేవలం 300 మీ॥ గజం ధర : 18,500/-. సంప్ర॥ 8985567987
AJW-177900

ప్లాటు అమ్మబడును
★ HNK-HYD మేన్ రోడ్ నుండి 1.2 కి.మీ. దూరంలో జక్రైవాడ (ప్రకాశ్‌రెడ్డి పేట)లో రేతుల పెట్‌లో ఇ.నెం. 24-3-106 (54x51) W/F తో గల 300 చ॥గ॥ ప్లాట్ (150+150) గా కూడ 2 Bits అమ్మబడును. సంప్ర॥ 9849159933
AJW-3598

HOUSE FOR SALE
★ హన్మకొండ అలంకార్ జంక్షన్ వద్ద ఉన్న కాపువాడలో 90 గజాల G+2 ఇల్లు మరియు 85 గజాల ఇల్లు మరియు 60 గజాల ఇల్లు అమ్మబడును. సంప్ర॥ 9440170984
AJW-177984

PLOT FOR SALE
★ వరంగల్ కాశిబుగ్గ వివేకానంద కాలనీలో 92 గజాల ప్లాటు అమ్మబడును. సంప్రదించండి సెల్ : 8328690818, 9848479978
AJW-177985

విల్లా అమ్మబడును
★ విల్లా హన్మకొండ, హంటర్ రోడ్ శ్రీరామ హిల్స్‌లోని గేటెడ్ కమ్యూనిటీలో 150 చ॥గ॥లో నిర్మించిన 2767 Sft. @ 6,000/- per Sft. N/F తో కలిగిన విల్లా అమ్మబడును. Ready to Occupy. అదాలత్ నుండి 5 నిమిషంలో Drive చేరవచ్చు. . Cont : 8121577958
AJW-3597

FLATS FOR SALE
★ వరంగల్ 1st బ్యాంక్ కాలనీ (కొత్తవాడ) లో "3 LUXURIOUS & LAVISH 3-BHK FLATS" అమ్మకానికి కలవు (1st, 2nd & 5th Floor మాత్రమే - ఒక్కోటి 2500 SFT AREA). ఫ్లాట్స్ డెలివరి: APR 2024. Cell : 9393538001
AJW-5848

PLOT FOR SALE
★ వరంగల్ నుండి 18 కి.మీ. దూరంలో కేవలం 7 లక్షలకే 200 చ॥గ॥ల రిజిస్ట్రేషన్ ప్లాటు (తూర్పు ముఖం) అమ్మబడును. సంప్ర॥ 9573689941
AJW-159719

HOUSE FOR SALE
★ కేవలం రూ॥ 26 లక్షలకే డబుల్ బెడ్‌రూం హౌస్ విత్ ఫర్నీచర్‌తో వాయిదా పద్ధతిలో (EMI) అమ్మబడును. సంప్ర॥ 9573689941
AJW-159719

HOUSE FOR SALE
★ హన్మకొండ, NGO's Colony లో గల 160 చ॥గ॥ల 2 BHK, G+1 ఇల్లు అమ్మబడును. సంప్ర॥ 8074106289, 9491941487
AJW-177986

HOUSE FOR SALE
★ డైరెక్ట్ ఓనర్ ప్లాట్ దేవన్నపేట ORR దగ్గర ఇప్పుడు ఇల్లు కట్టుకునే, ఇన్వెస్ట్‌మెంట్‌కు కూడా ఉపయోగపడే ప్లాటు కలదు. West Face, 30x72=240 Sq.Yards. Cont : 9000352444
AJW-2214

HEALTH CARE
★ అమృత హోమియో క్లినిక్, మహబూబాబాద్ డా॥ కొరెడ మల్లికార్జున్ హోమియో వైద్య నిపుణులు, మా వద్ద : సోరియాసిస్, కిడ్నీలో రాళ్ళు, పైల్స్, ఫిషర్, ఫిస్టులా, అల్సర్, సర్వైకల్ స్పాండిలైటిస్, థైరాయిడ్, బి.పి., షుగర్, పిల్లల్లో దగ్గులు గ్యారంటీగా చికిత్స చేయబడును. సంప్ర॥ 9393741521
AJW-159667

ఆపరేషన్ థియేటర్ సామగ్రి అమ్మబడును
★ ప్రముఖ హాస్పిటల్‌లోని ఆపరేషన్ థియేటర్ సామాగ్రి మొత్తం అమ్మబడును. వెంటనే సంప్రదించండి సెల్ : 9959726765
AJW-177975

హోటల్
★ వ్యాపారం మీద ఆసక్తి ఉన్న వాళ్ళు హోటల్ నడుపుకొనుటకు హోటల్ సామీగ్రి మరియు షట్టర్ ఫర్నీచర్‌తో సహా ఇవ్వబడును. సంప్ర॥ 8686341963
AJW-177984

మినరల్ వాటర్ మిషన్స్ (R.O.)
★ హాస్టల్‌లకు, పరిశ్రమలకు, గ్రామాలకు, కూల్ మిషన్స్, వాటర్ ప్లాంట్ మిషన్స్ (R.O) లభించును. కెమికల్స్, ఫిల్టర్, etc., సంప్ర॥ K.K.ఆక్వా, సెల్ : 7306888555, 8121026555
AJW-1177979

CHANGE OF NAME
★ I, VENKATA NAGENDRA VARALAKSHMI ARVAPALLI (Old Name), H.No. 6-4-60, Brammanawada, Hanumakonda, T.S., have Changed my Name from VENKATA NAGENDRA VARALAKSHMI ARVAPALLI to VENKATA NAGENDRA VARALAKSHMI BRAHMADEVARA (New Name), W/o. SATYA PRAKASH BRAHMADEVARA in all my Records.
AJW-159718

CHANGE OF NAME
★ I, BALAMMA MUTHADI (Old Name), H.No. 1-7-1367, Advocates Colony, Hanumakonda, T.S., have Changed my Name from BALAMMA MUTHADI to GALAMMA MUTHADI (New Name), W/o. ANANTHA REDDY MUTHADI in all my Records.
AJW-159718

CHANGE OF NAME
★ I, SRIDHER REDDY KODURU (Old Name), H.No. 1-7-1367, Advocates Colony, Hanumakonda, T.S., have Changed my Name from SRIDHER REDDY KODURU to SRIDHAR REDDY KODURU (New Name), S/o. BHOOPAL REDDY KODURU in all my Records.
AJW-159718

3+2 స్కీం కలదు

TO-LET
★ జులైవాడ RK హాస్పిటల్ 1st Floor లో 2450 Sft. గలది ఆఫీస్‌లకు మరియు మొదలగు వాటికి కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9959726765
AJW-177977

RENT / LEASE
★ HNK జూపార్క్ ఎదురుగా 11,000 Sft. గల కమర్షియల్ బిల్డింగ్ G+4 సెల్లార్ పార్కింగ్ with Lift హోటల్స్, రెస్టారెంట్స్, బ్యాంకులకు MNC కంపెనీలకు లీజుకు ఇవ్వబడును. సెల్ : 9440349159, 9494281199
AJW-159708

LEASE / RENT
★ లేబర్ కాలనీ, నర్సంపేట్ మేయిన్ రోడ్ నందు First Floor & Second Floor (each Floor 800 Sq. Ft.) Commercial కు రెంట్‌కు ఇవ్వబడును. సంప్ర॥ 7013569048
AJW-177960

FOR LEASE
★ For Lease vacant Land 3600 Sq. Yards. Main Raod Mulugu X Road, Warangal. Cell : 9154983214
AJW-27460

లీజ్‌కు ఇవ్వబడును
★ నర్సంపేటలోని మల్లంపల్లి మేయిన్ రోడ్ 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజుకు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 9346476574
AJW-159667

S.V. ఆగ్రో ఫామ్
★ స్వచ్ఛమైన నాటుకోడి పల్లలు వ్యాపారంగా బ్రాయిలర్ షెడ్యూల్ పెద్ద ఎత్తున పెంచండి. బై బ్యాక్ కలదు. వరంగల్ సెల్ : 9959426718
AJW-177885

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-177038

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

కాంగ్రెస్‌లో చేరిన మరిపెడ పీఏసీఎస్ చైర్మన్

మరిపెడ, మార్చి 9: మరిపెడ పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి శనివారం గాంధీ భవన్‌లో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. యాదగిరిరెడ్డి చేరికతో మరిపెడ మండలం తాళ్లఊకల్ సర్పంచ్‌తో పాటు ఆయన అనుచరగణం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.

బలరాంనాయక్‌ను కలిసిన మాజీ జడ్పీటీసీ



బలరాంనాయక్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంకటేశ్వర్లు

నెల్లికుదురు, మార్చి 9 : మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ పోరిక బలరాం నాయక్‌కు కేటాయించడంతో శనివారం మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లో బలరాంనాయక్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య, కాంగ్రెస్ నాయకులు గడ్డం అరుణ్ కుమార్, కుమ్మరికుంట్ల మౌనేందర్ పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డులో మహిళా దినోత్సవం



వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలతారెడ్డి, తక్కెళ్లపల్లి సంధ్యారాణిలను సన్మానిస్తున్న మహిళలు

మహబూబాబాద్ టౌన్, మార్చి 9 : మహబూబాబాద్ మునిసిపల్ 17వవార్డు పరిధి హౌసింగ్ బోర్డు కాలనీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. హౌసింగ్‌బోర్డు కాలనీలోని యాళ్లసత్తిరెడ్డి కమ్యూనిటీ హాల్‌లో స్థానిక వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలత, గౌతమి కళాశాల డైరెక్టర్ తక్కెళ్లపల్లి సంధ్యారాణి, పర్కాల హేమలత, విద్యుత్ టౌన్ ఏఈ సంగీతలను శాలువాలతో సత్కరించారు. ముఖ్య అతిథి తక్కెళ్లపల్లి సంధ్యారాణి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళలు ఉన్నత స్థానాల్లో నిలిచి సమాజంలో ఆదర్శంగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

కేసముద్రం విలేజిలో ఒగ్గుకథ

కేసముద్రం, మార్చి 9 : కేసముద్రం విలేజిలో మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి కరీంనగర్ జిల్లా గంగాధరం మండలం రాళ్లపల్లికి చెందిన బగ్గిరి శ్రీనివాస్ బృందం 'సంధ్యరాణి' ఒగ్గుకథను చెప్పారు. గ్రామీణ కళారూప ప్రదర్శనను గ్రామస్థులు ఆసక్తిగా తిలకించి, అనంతరం కళాకారులను సన్మానించారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్, మార్చి 9 : మహబూబాబాద్ మండలం ఉత్తర తండ, గుర్రాల గుట్టతండాలో వృద్ధులకు, అనాథలకు శనివారం దుస్తులను గ్లోబల్ సీతమ్మ అరవన్ హోం డైరెక్టర్ డి.లాల్‌సింగ్ ఆధ్వర్యంలో మానుకోట రూరల్ ఎస్సై దీపికరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులకు, అనాథలకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తండవాసులు భారతి, భద్రమ్మ, హత్తిరాం పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కేసముద్రం, మార్చి 9 : కేసముద్రం మండలం కల్వలలో ఇటీవల అనారోగ్యంతో ఏదునూరి లక్ష్మయ్య మృతి చెందగా, 1982-83 టెన్త్ బ్యాచ్ మిత్రులు శనివారం రూ.5వేల ఆర్థిక సాయాన్ని ఆయన కుటుంబానికి అందించారు. గంట రఘోత్తం రెడ్డి, ఉప్పుల యాకాంతం, చిల్క నాగయ్య, సామల ఉపేందర్, లవకుమార్, రజాక్, నల్ల పుష్ప, చంద్రకళ తదితరులు ఉన్నారు.

మోదీ పథకాలను విస్తృత ప్రచారం చేయాలి

గార్ల, మార్చి 9 : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలు తెలిసేలా కార్యకర్తలు విస్తృత ప్రచారం గావించాలని బీజేపీ గార్ల మండల అధ్యక్షుడు జశ్వత్ ఠాకుర్ పిలుపు నిచ్చారు. శనివారం గార్ల మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో బీజేపీ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు కోసం విడుదల చేసిన సంక్షేమ పథకాల నిధులను గత పాలక ప్రభుత్వ ఆ నిధులను తమ సొంత లాభం కోసం ప్రచారం చేసుకున్నారన్నారు. రాబోయో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం కోసం కార్యకర్తలు తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిబాబు, మహేష్, శివకృష్ణ, గణేష్, నరేష్, ఈశ్వర్, వీరస్వామి పాల్గొన్నారు.

రైతురుణ మాఫీపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలి




ఆందోళన చేస్తున్న ఏఐకేఎంఎస్ కార్యకర్తలు

గార్ల, మార్చి 9 : ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగమైన రూ.2లక్షల రైతు రుణ మాఫీ పథకంపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. గార్ల మండలం పెద్ద కిష్టాపురంలో రైతురుణ మాఫీని అమలుచేయాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలు రోగాల బారినపడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అప్పుల ఊబిలో కురకపోయిన రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ హామీని తక్షణం అమలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విధి విధానాలను ప్రకటించి ఆదుకోవాలన్నారు. రైతులు పండించిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధరలను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నేతటాని ధర్మయ్య, కాంతి.రాంమచంద్, రాములు, కిషన్, భద్రు పాల్గొన్నారు.

అణచివేత ధోరణి మానుకోవాలి

చిన్నగూడూరు, మార్చి 9 : బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై అణచివేత ధోరణి మానుకోవాలని ఉగ్గంపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు డీఎస్ వెంకట్య అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లిలో శనివారం సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ప్రచారాలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకట్య మాట్లాడుతూ ప్రభుత్వం సీజ్ చేసిన ఇసుకను దొంగలించిన వ్యక్తి తమకు డబ్బులు ఇచ్చారంటూ బీఆర్ఎస్ నాయకులు చేసిన ప్రచారం అవాస్తవమని, అక్రమ వ్యాపారాలు చేసే వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ సపోర్టు ఉండదని, అలాంటి వారికి ఎమ్మెల్యే సహకరించరని స్పష్టంచేశారు. ఉగంపల్లిలో కాంగ్రెస్ బలోపేతం అవుతుందని అక్కసుతో కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నారని వివరించారు. కాగా, ఇసుక అక్రమ రవాణా చేసిన జక్కుల మురళిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు మేగ్యానాయక్, యూత్ అధ్యక్షుడు దాసరి యాకన్న, కొంపెల్లి రాంమూర్తి, చిత్తారి మధు తదితరులు ఉన్నారు.

పట్టణ అభివృద్ధి కోసమే పార్టీ మార్పు



సమావేశంలో మాట్లాడుతున్న రాంచంద్రయ్య

తొర్రూరు, మార్చి 9: మునిసిపల్ చైర్మన్‌గా పట్టణ అభివృద్ధి కోసమే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో తొర్రూరును మరింత అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలోకి చేరానని మునిసిపల్ చైర్మన్ రాంచంద్రయ్య అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్‌లో చేరామని, పట్టణంలో రూ.60 కోట్ల అభివృద్ధి పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కోరడంతో హామీఇచ్చారని, ప్రజలకు ఇచ్చినహామీలను పూర్తి చేసేందుకే కాంగ్రెస్‌లో తాను వైస్ చైర్మన్‌తో పాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు చేరామని తెలిపారు. పార్టీకి, పదవులకు రాజీనామా చేయమనే హక్కు ఎవరికి లేదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు దొంగరి రేవతి శంకర్, సంతోష్, లక్ష్మణ్, సురేష్, మహేందర్, వెంకన్న పాల్గొన్నారు.

కల్యాణం... కమనీయం...

కన్నుల పండువగా వీరభద్రుడి కల్యాణం



వీరభద్రస్వామి, భద్రకాళి మాతాకు తలంబ్రాలు పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఎస్పీ, ఆర్డీవో, డీఎస్పీ, చైర్మన్



కల్యాణానికి హాజరైన రాష్ట్ర విప్ డాక్టర్ రాంచంద్రు దంపతులు

కురవి, మార్చి 9: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కురవి పుణ్యక్షేత్రంలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవం శనివారం తెల్లవారు జామున అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. జనసంద్రంలా కల్యాణ మహోత్సవానికి దాదాపు లక్ష మందికిపైగా భక్తులు తరలిరావడంతో, కురవి ఆలయ ప్రాంగణంతో పాటు ప్రధాన వీధులు కిటకిటలాడాయి. ఇసుక వేస్తే రాలనంత భక్తులతో మహాశివరాత్రి జనసంద్రాన్ని తలపించింది. వీరభద్ర, శివనామస్మరణలతో జాతర హోరెత్తింది. కురవి పుణ్యక్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. కల్యాణ మహోత్సవానికి మహబుబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్ దంపతులు ముఖ్యఅతిథిగా హాజరు కాగా, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ దంపతులు కల్యాణోత్సవానికి హాజరయ్యారు.

తలంబ్రాలు తీసుకువచ్చిన ఎస్పీ, ఆర్డీవో, చైర్మన్

కోరిన కోర్కెలు తీర్చే వీరన్న కల్యాణానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్ దంపతులు, ఆర్డీవో అలివేలు, దేవాలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి దంపతులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ, డీఎస్పీ తిరుపతిరావు, మాజీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, సక్రు, అంబటి వీరభద్రం, ఎర్ర నాగేశ్వర్‌రావు, అవిరె మోహన్‌రావు, ఎస్.రాజేందర్‌కుమార్ తలంబ్రాలు, పట్టు వస్త్రాలు తీసుకువచ్చారు. మేళతాళాల మధ్య వారు వీరభద్రుడు, భద్రకాళి మాతలకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు బాలకృష్ణశర్మ, శ్రీకాంత్‌శర్మ, విజయ్ అనిల్ పర్యవేక్షణలో ఆలయ పూజారుల వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. శుక్రవారం రాత్రి నుంచి జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో అంకురార్పణ, ధ్వజారోహణ, నిత్యోపాసన, బలిహరణ, వాస్తుపూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రుడికి, అమ్మవారిని వేర్వేరుగా ఊరేగింపులు చేపట్టారు.

గ్రామస్థుల కాగడాల మధ్య ఎదురుకోళ్లు

అంతకుముందు పూర్వం నుంచి వస్తున్న ఆచారం ప్రకారం గ్రామం నడిబొడ్డులో ఎదురుకోళ్ల కార్యక్రమం రాత్రి పది గంటలకు చేపట్టారు. అమ్మవారి తరఫున కొందరు, స్వామివారి తరఫున మరికొందరు బాధ్యత వహించి ఒకరిపై ఒకరు చలోక్తులు విసురుకోవడం వంటి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కురవి గ్రామస్థులు వెలిగించిన కాగడాల మధ్య ఎదురుకోళ్ల పూజా కార్యక్రమం జరిగింది.

కల్యాణ వీరభద్రుడు కదిలివచ్చిన వేళ..

గ్రామ సేవ అనంతరం భద్రకాళి సమేత వీరభద్రున్ని శనివారం తెల్లవారు జామున 12:30 గంటలకు కల్యాణవేదికపై కూర్చోబెట్టారు. కల్యాణ వీరభద్రుడు కల్యాణ వేదిక మీదకి కదిలివచ్చిన వేళ భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు సమర్పించుకోవడంతో పాటు, వీరభద్రనామస్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది. ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా గణపతిపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, యజ్ఞోపవితధారణ, భాషికాధారణ, మధుపర్కపూజ, కన్యాదానం, సుముహూర్తం అనంతరం ప్రధాన అర్చకులు అమ్మవారికి స్వామివారిచే మాంగళ్యధారణ గావించారు. ట్రైనీ ఐపీఎస్, డీఎస్పీ తిరుపతిరావు, సీఐ శరవయ్య, ఎస్సై గోపి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

జాతర విజయవంతం...

ఈసారి శివరాత్రి జాతరను విజయవంతం చేసేందుకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆదేశాలతో అధికారులు సర్వశక్తులు వడ్డి పనిచేశారు. భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటురాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ జాతరకు సహకరించిన ఆర్డీవో, డీఎస్పీ, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, వైద్య, ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

తెల్లవారి భద్రకాళి అమ్మవారికి...

మహాశివరాత్రి శుక్రవారం రోజున వీరభద్రస్వామికి అభిషేకాలు, అర్చనలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు, తెల్లవారి శనివారం భద్రకాళి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. మహాశివరాత్రి జాగరణ విడవగానే భక్తులు, అమ్మవారికి వడిబియ్యం, కోళ్లు, మేకలు, గొర్రెలు కోసి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ పరిసరాలు, సంత ఆవరణల్లో వంటకాలు వండి తిని ఆపై ఇళ్లకు తిరుగుముఖం పట్టారు. దీంతో రెండో రోజు కూడా శివరాత్రి వాతావరణం నెలకొంది.

వీరభద్రస్వామి సేవాసమితి మహా అన్నదానం

మహాశివరాత్రి తెల్లవారి శనివారం కురవిలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన వీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ప్రారంభించి మాట్లాడారు. అన్నదానం మహాదానమని, అందునా మహా శివరాత్రి జాగరణ తరువాత రోజు కురవిలో జాతరలో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో దేవాలయ శాశ్వత ట్రస్టు బోర్డు మెంబర్ షాబాద్ వెంకటేశ్వర్లు, కురవి దేవాలయ ఈవో సత్యనారాయణ, ఎస్సై గోపి, అంబటి వీరభద్రం, మేక దామోదర్‌రెడ్డి, కార్యదర్శి కాసుల మల్లికార్జున్, వినోద్, కాసుల అనసూయ వెంకటేష్, సాయి కిరణ్, దేవేందర్, రమణ, చందు, సతీష్ పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
- కనులారా వీక్షించిన భక్తులు





శ్రీపార్వతీరామలింగేశ్వస్వామి ఆలయంలో కల్యాణోత్సవంలో తాళిబొట్టును చూపిస్తున్న అర్చకులు, కల్యాణం వీక్షిస్తున్న భక్తులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 9 : మహాశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శివాలయాలు, దైవక్షేత్రాల్లో శోభాయమానంగా శివపార్వతులు కల్యాణమహోత్సవాలను శుక్రవారం రాత్రి నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో అర్చకుల వేదమంత్రోచరణల నడుమ ఉత్సవ మూర్తుల ఎదుర్కోలుతో ప్రారంభమై అత్యంత వైభవోపేతంగా కన్నులపండువగా శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు, జాగరణ చేస్తూ కల్యాణోత్సవాన్ని కనులారా వీక్షించారు.

- శ్రీపార్వతిరామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ అర్చకుడు రంగవఝల సుధాకరశాస్త్రి, చిట్టా శ్రీకాంత్ శాస్త్రీ వేదమంత్రోచ్ఛరణల నడుమ రాత్రి 10 గంటలకు ప్రారంభమైన కళ్యాణ మహోత్సవ వేడుకలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. ఈ వేడుకల్లో దేవాలయ కార్యనిర్వహణాధికారి భిక్షమాచారి, భక్తులు కల్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు.
- శ్రీఉమాచంద్రమౌళీశ్వరీ దేవాలయంలో అర్చకులు గుడి రాధాకృష్ణమూర్తి, కౌశిక్, యుగంధర్‌శర్మ, పాకాల కృష్ణ నేతృత్వంలో గంగాసమేత శ్రీఉమాచంద్రమౌళీశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి భిక్షమాచారి, సీనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.
- శ్రీభక్తమార్కండేయదేవాలయంలో ఆలయ అర్చకుడు కొత్తూరి నర్సింహమూర్తి శర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ పార్వతిపరమేశ్వరుల కల్యాణమహోత్సవం రాత్రి 9 గంటలకు అంగరంగా వైభవంగా నిర్వహించారు. లింగోద్భవ కాలాభిషేకం, మహా హారతి నిర్వహించారు. ఈ కల్యాణ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు ముల్క కృష్ణమూర్తి-ధనలక్ష్మి, కట్ట యాదగిరి, కట్ట పుల్లయ్య, ముల్క మురళి-మహేశ్వరి, బొమ్మ వెంకన్న-రోజా, భక్తులు పాల్గొన్నారు.
- శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాయలయంలో శ్రీగోవిందామాంబ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవ వేడుకలు రాత్రి 8.35గంటలకు ఉత్సవమూర్తుల ఎదుర్కోలుతో ప్రారంభమైన కల్యాణం, దేవతాహోమం, కల్యాణోత్సవ దాతలకు ఆశీర్వచనం, శ్రీ కాశీ విశ్వేశ్వర సాంబమూర్తికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు తాటిపాముల శివకృష్ణశర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు మార్నేని వెంకన్న ఎడ్ల వేణుమాధవ్, మార్నేని కిరణ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో దేవాలయ ట్రస్టు చైర్మన్ పమ్మి సనాతనాచారి, తాడూరు మాధవాచారి, మోత్కూరి శంకర్, వలబోజు సోమయ్య, లక్ష్మణాచార్యులు, వాసుదేవాచారి, ధనుంజయాచారి, భక్తులు పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో....

మరిపెడ మండలం అబ్బాయిపాలెం శివారు ఆగస్తేశ్వరస్వామి గుట్టపై వెలసిన ఆగస్తేశ్వర స్వామి జాతరకు రెండవ రోజు భక్తులు పోటెత్తారు. ప్రధాన అర్చకుడు ప్రసాద్‌శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వొంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, రాయల రవి, తల్లాడ వెంకటరామారావు, లక్ష్మీకాంత్, చౌడారపు హరికిషన్, అల్వాల సీతారాములు పాల్గొన్నారు.

- నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణంఅంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ప్రధానఅర్చకులు అన్నవఝుల సూర్యప్రకాష్‌శర్మ, దేవేందర్‌శర్మ, ఆలయ మాజీ చైర్మన్ బొల్లం రమేష్ పాల్గొన్నారు.
- డోర్నకల్ మండలంలోని అమ్మపాలెంలోని శ్రీ ముక్తేశ్వరస్వామి ఆలయం, మున్నేరు సమీపంలోని శ్రీ శివకేశవక్షేత్రం (పంచముఖ లింగేశ్వరస్వామి ఆలయం) పెరుమాళ్ల సంకీసలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిపించారు. అన్నదానం నిర్వహించారు. ఆయా వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీగోవిందావీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ , మునిసిపల్ చైర్మన్

విజయ సంకల్ప సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ

మరిపెడ, మార్చి 9 : ఈ నెల 12న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బుల్లెట్ కృష్ణ అన్నారు. శనివారం మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని వినూత స్కూల్లో జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో కృష్ణ మాట్లాడారు. దేశంలో మూడో సారి నరేంద్ర మోదీ పీఎం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల ఇన్‌చార్జి రహెమన్, పార్టీ అధ్యక్షుడు లింగంనాయక్, జగన్, హుస్సేన్, రాజేశ్, సురేశ్, పులి శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

- **కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

పెద్దవంగర : ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 12న బీజేపీ చేపట్టిన విజయ సంకల్పయాత్రను బీజేపీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో బూత్‌స్థాయి నుంచి పటిష్టంచేస్తూ బీజేపీ అభివృద్ధికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. రాబోయే రోజుల్లో నరేంద్ర మోదీ నాయకత్వంలో మూడోసారి బీజేపీ అఖండం విజయం సాధించడం ఖాయమన్నారు. గ్రామాల్లో యువత మోదీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తంచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు రంగు రాములుగౌడ్, ఉడుత శ్యామ్, అనంద్, భాస్కర్, శంకర్, సందీప్, కుమార్, శ్యామ్, రాజు, హరీష్ పాల్గొన్నారు.

- **పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం**

తొర్రూరు : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ విజయం తథ్యమని పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ అన్నారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ గత 9ఏండ్లుగా దేశంలో పేద ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధి పనులు మరోసారి ప్రధానిని చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే పోలింగ్ బూత్ అధ్యక్షుడు పైస్థాయి కార్యకర్తలకు జరిగే శిక్షణ శిబిరానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరవుతారని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై బీజేపీ విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె కుమార్, రవిబాబు, ఆర్.కుమార్, యాకయ్య రాజేష్, శేఖర్, నవీన్, సంతోష్, సందీప్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అవసరం

మహబూబాబాద్ రూరల్, మార్చి 9 : పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని మహబూబాబాద్ మండలం అమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కల్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ బిచ్యానాయక్ జ్ఞాపకార్థం అతని కుమారుడు ఇస్లావత్ కోటి శనివారం పరీక్ష సామగ్రిని అందించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు గత మూడేళ్లుగా తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందించడం అభినందనీయ మన్నారు. విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలాష్టి రమేష్, హరినాయక్, పుష్పవతి, శారద, విజయ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

మరిపెడ రూరల్, మార్చి 9: పదో తరగతే విద్యార్థి దశకు తొలి మెట్టుని స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిల్లంచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా(యుఎస్‌ఏ) అందించిన పరీక్ష సామగ్రిని ఆయన అందజేసి, మాట్లాడారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్‌ఎం మంద జయ, సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు అశోక్, శ్రీనివాస్, సంతోష్, శ్రీకాంత్, ప్రశాంతవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి రేణుక ఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవాలు

మహబూబాబాద్ టౌన్, మార్చి 9 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెద్ద మ్మతల్లి దేవాలయంలో ఈ నెల 10 నుంచి 12 వరకు రేణుకఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ఆలయాన్ని సిద్ధం చేశారు. ఈ నెల 10న సాయంత్రం 4 గంటల నుంచి శిలద్వారబంధంకు జలాధివాసములు, గణ పతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షచరణ, కంకణధారణ, అఖండదీపం, నవగ్రహ ఆరాధన, అభిషేకాలు నిర్వహిస్తారు. శోభకృత్‌నామ సంవత్సర పాల్గుణ శుద్ధ పాడ్యమి ఈ నెల 11న ఉదయం 9:30గంటలకు శ్రీలక్ష్మిగణపతిసహిత మహాదుర్గా, రేణుకఎల్లమ్మ తల్లి హోమం, 10:42గంటలకు ద్వారాబంధ ప్రతిష్ట, పూర్ణాహుతి, సాయంత్రం 4గంటలకు రేణుకఎల్లమ్మ అమ్మవారి కల్యాణ కార్యక్రమం ప్రారంభం, పుట్టబంగారం తెచ్చుట, మైలపోలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ నెల 12న ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై మధ్యాహ్నం 12 గంటలకు రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణమహోత్సవం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పెద్దమ్మతల్లి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ గుండెల రాజు శనివారం తెలిపారు.

మున్నేరును వినియోగంలోకి తీసుకురావాలి

- సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి



మున్నేరువాగును పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

మహబూబాబాద్ టౌన్, మార్చి 9 : జిల్లా కేంద్రం శివారులోని మున్నేరు వాగును అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకువచ్చి మానుకోటలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని మున్నేరువాగుతో పాటు ఏటిగడ్డ తండా వద్ద ఉన్న ఫిల్టర్‌బెడ్‌ను శనివారం సీపీఐ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అజయ్ సారథిరెడ్డి మాట్లాడుతూ... నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో మున్నేరువాగును విస్మరించిందని చెప్పారు. పాలేరు వద్ద నీరు అడుగంటడంతో నేడు మున్నేరు వాగు నీరే శరణ్యమైందని తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా మున్నేరువాగును పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, మల్లికార్జున్, భద్రయ్య, రవి, రమేష్ పాల్గొన్నారు.

మానుకోటలో బీజేపీ సంబరాలు

మహబూబాబాద్ రూరల్, మార్చి 9 : భారతీయ జనతా పార్టీ అనుబంధ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన జాటోతు హుస్సేన్‌నాయక్ ఎంపిక పట్ల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్‌లో శనివారం రాత్రి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా నుంచి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా హుస్సేన్‌నాయక్‌ను నియమించడం అభి నందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు వద్దిరాజు రాంచందర్‌రావు, శశివర్ధన్‌రెడ్డి, బోయినపల్లి లక్ష్మణ్‌రావు, క్యాచువల్ శ్యాంసుందర్ శర్మ, సిరికొండ సంపత్, ఓర్సు పద్మావతి, పసుపులేటి నవీన్‌నాయుడు, గడ్డం అశోక్, మాలోతు బాలు, శ్రీకాంత్, శ్యాంప్రసాద్, రాజు, వెన్నమల్ల సందీప్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మహబూబాబాద్ రూరల్, మార్చి 9 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పాత బజారుల్లో ఆదివారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు టౌన్-1 ఏఈ సంగీత శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, మునిసిపల్ కార్యాలయం రోడ్, ఫారెస్టు సెంటర్, నందనా గార్డెన్, ఆర్టీసీ బస్టాండ్, రాంచంద్రాపురం కాలనీ, గాయత్రిగుట్టు ప్రాంతాలతో పాటు పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు, వినియోగదారులు సహకరించాలన్నారు.

బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలి

తొర్రూరు, మార్చి 9 : బీసీ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని బీసీ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డి.ఓంకార్ అన్నారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు.కార్యక్రమంలో నాయకులు జి. శ్రీనివాస్, కె. సుధాకరాచారి, విద్యాసాగర్, శ్రీనివాస్, చంద్రమౌళి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆహ్వానిత నాటిక పోటీలు

తొర్రూరు, మార్చి 9 : చైతన్య కళ సమాఖ్య ఆధ్వర్యంలో ఆహ్వానిత నాటిక పోటీలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు మున్నూరి ఉప్పల నారాయణ, పినాకపాణి తెలిపారు. శనివారం డివిజన్ కేంద్రంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని కళాకారులతో జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటకపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 11 నుంచి 15వ తేది వరకు డివిజన్ కేంద్రంలోని చైతన్య కళా సమాఖ్య వేదిక వద్ద పోటీలు ఉంటాయని, మొదటి రోజు నాటక పోటీలను నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.

ప్రజా సమస్యలను విస్మరించిన మోదీ

తొర్రూరు, మార్చి 9 : గత తొమ్మిదేళ్లుగా దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసిందని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో రాయల సుభాష్ చంద్ర బోస్ 8వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ వచ్చిన రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించి దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, వెంకటేశ్వర్లు, రాములు, యాకయ్య, ప్రవీణ్, సుమన్, వెంకన్న, ప్రసాద్ ఉన్నారు.

చెట్లను నరికివేస్తున్న కలప స్మగ్లర్లు..!



తానంచర్ల రెవెన్యూ పరిధిలోని చెట్లను నరికి కుప్పలుగా పోసిన కలప స్మగ్లర్లు

మరిపెడ, మార్చి 9: మండలంలోని పలు గ్రామాల్లో ఏపుగా పెరిగిన పెద్ద పెద్ద చెట్లను కలప స్మగ్లర్లు నరుకుతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వివిధ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పల్లెల్లోని అటవీ సంపదను పెంపొందించడానికి మరిపెడ మండలానికి ఫారెస్ట్‌శాఖ ఇద్దరు బీట్ ఆఫీసర్లను పర్యవేక్షణకై నియమించారు. వారు ఉన్నా కూడా కలప స్మగ్లింగ్ జోరుగా సాగుతోంది. దీంతో ఈ కలప స్మగ్లింగ్ వారికి తెలిసే జరుగుతోందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పూర్వపు తానంచర్ల, గుండెపూడి, వీరారం, ధర్మారం, ఎడ్జర్ల గ్రామాల్లో నిత్యం కలప స్మగ్లింగ్ ఉంటోంది. ఇక్కడి చెట్లను రోజుకు వందల సంఖ్యలో నరికి తరలిస్తున్నారు. పెద్ద పెద్ద చెట్లను మిషన్లతో క్షణాల్లో ముక్కలు చేసి లారీల్లో బయటి ప్రాంతాలకు తరలించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నప్పటికీ అటవీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన జిల్లా ఫారెస్ట్ అధికారులు చెట్లను నరుకు తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఎడ్జర్ల పరిసర ప్రాంతాల్లో నిల్వ చేసిన కలప దిమ్మెలు